# Eenadu

## Hysea

**Date: 29-03-2008 | Edition: Hyderabad | Page: 14 | Source: Bureau | Clip size (cm): W: 9 H: 11**

**Clip: 1 of 1**




సదస్సులో ప్రసంగిస్తున్న కార్డిన్ సీఈవో రామనాథన్

# ఉత్పత్తుల్లో నాణ్యత పెరగాలి

రాయదుర్గం, మార్చి 28 (న్యూస్‌టుడే): మారుతున్న కాలానికి అనుగుణంగా కంపెనీలు చేపట్టే ఉత్పత్తుల్లోనూ నాణ్యత పెరగాలని కార్డిస్ కంపెనీ ప్రతినిధి రామనాథన్ పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీలో హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ప్రొడక్ట్స్ పేరిట శుక్రవారం సదస్సు జరిగింది. కార్యక్రమంలో రామనాథన్ మాట్లాడుతూ వ్యాపార రంగంలోకి కొత్తగా అడుగుపెట్టేవారు వ్యాపార స్వభావం, ఉత్పత్తులపై సంపూర్ణ అవగాహన పెంచుకోవాలన్నారు. హైసియా అధ్యక్షుడు అనిల్ కె. జంపాల మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ రంగంలో భారత్ నేడు పరిణతి సాధించిన దేశంగా వెలుగొందుతోందన్నారు. వివిధ కంపెనీలు, రంగాల నిపుణులు సదస్సులో ఇచ్చే సలహాలు, సూచనలు రాష్ట్ర, దేశ ప్రగతికి దోహదపడాలన్న ఉద్దేశంతో బార్‌క్యాంప్ హైదరాబాద్, ట్రిపుల్ ఐటీలతో కలిసి సదస్సును ఏర్పాటు చేసినట్లు 'హైసా' ప్రతినిధులు తెలిపారు.